భానుడి భగభగ... 38.8 డిగ్రీలు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): భానుడి భగ..భగలతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మార్చి మొదటి వారంలోనే పలు ప్రాంతాల్లో 39 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సరూర్‌నగర్, కార్వాన్‌లో ఆదివారం అత్యధికంగా 38.8 డిగ్రీలు నమోదయ్యాయి. వారం రోజుల క్రితం గ్రేటర్‌లో 3,100 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైతే పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో 3,300 మెగావాట్లకు పెరిగింది. పగటి ఉష్ణోగ్రలతోపాటు రాత్రి ఉష్ణోగ్రత 24 డిగ్రీల వరకు నమోదవుతున్నది. మరో రెండురోజులు ఇదే తరహాలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఉపరితల గాలులు దక్షిణ/నైరుతి దిశలో గంటకు 4-8 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

చార్మినార్	38.4
బేగంపేట	38.7
సంతోష్‌నగర్	38.5
గోషామహల్	38.3
ఉప్పల్	38.3
కాప్రా	38.3
హయత్‌నగర్	38.0
ఎల్‌బీనగర్	37.9
మూసాపేట	37.7
రాజేంద్రనగర్	37.6
కుత్బుల్లాపూర్	37.6

సహజనటి జయసుధకు ఎక్సలెన్స్ అవార్డు



నటి జయసుధకు అవార్డు ప్రదానం చేస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

హైదరాబాద్ సిటీ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ వారు సినిమా, సంగీతం, వైద్య విభాగాల్లో ఇచ్చే ప్రతిష్ఠాత్మక వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు (వృత్తిపరమైన సమర్థత పురస్కారం)ను సినీ నటి జయసుధ అందుకున్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం జయసుధకు అవార్డు ప్రదానం చేశారు. సినిమారంగం నుంచి సహజనటి జయసుధ, నటుడు కాదంబరి కిరణ్‌కుమార్, సంగీతం నుంచి ప్రఖ్యాత ఈలపాట గాయకుడు ఎంవీ రమణారెడ్డికి, బయోకెమిస్ట్రీ నుంచి డా.సాయిపద్మకు ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఈస్టుకు చెందిన అధ్యక్షులు సుదేష్‌రెడ్డి, వొకేషనల్ సర్వీస్ డైరెక్టర్ సీవీ సుబ్బారావు, కార్యదర్శి టీఎంఎన్ చౌదరి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎల్లో రిబ్బన్ రన్



విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న అతిథులు

ఖైరతాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఎండో మెట్రియాసిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ జరిగిన ఎల్లో రిబ్బన్ పరుగు చూపరులను ఆలోచింపజేసింది. ఎండో మెట్రియాసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ పీవీ నర్సింహారావు మార్గంలోని జలవిహార్ నుంచి సంజీవయ్యపార్కు వరకు, తిరిగి జలవిహార్ వరకు 3కె, 5కె రన్‌లు జరిగాయి. దీనిని అపోలో ఆస్పత్రి సీఈవో తేజస్విరావు ప్రారంభించగా, ఎన్‌ఎండీసీ డైరెక్టర్ వినయ్‌కుమార్, ఎల్‌ఐసీ అధికారులు జీవీబీ రామయ్య సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ వీమీ బింద్రా మాట్లాడుతూ ఇది మహిళల్లో వచ్చే గర్భాశయ సంబంధిత వ్యాధి అని, ప్రపంచవ్యాప్తంగా 24 కోట్ల మంది మహిళలు దీనితో బాధపడుతుండగా దేశంలో 4.2 కోట్ల మంది అవస్థ పడుతున్నారని తెలిపారు. మహిళలు ప్రారంభదశలోనే చికిత్స చేయించుకునేలా చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అర్చనారెడ్డి, డాక్టర్ శ్వేతారెడ్డి, యువత పాల్గొన్నారు.

మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి: ఆర్.కృష్ణయ్య



ధర్నాలో ఆర్.కృష్ణయ్య, తదితరులు

కవాడిగూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పెరిగిన ధరల ప్రకారం రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ గురుకుల పాఠశాల విద్యార్థులతో పాటు 16లక్షల మంది కళాశాలల విద్యార్థుల మెస్‌చార్జీలను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కళాశాలలు, పాఠశాలల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం నేత జిల్లపల్లి అంజి, గుజ్జ సత్యం ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సొంత భవనాల్లో 300 హాస్టళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంఘం నాయకులు రాజేందర్, అనంతయ్య, కృష్ణయాదవ్, నరసింహగౌడ్, రఘుపతి, వంశీ, మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు.

గృహజ్యోతి బిల్లుల జారీలో సమస్యలు..!

● వివరాలన్నీ సరిగా ఉన్నవారికే జీరో బిల్లులు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గృహజ్యోతి జీరోబిల్లుల జారీలో సమస్యలు తలెత్తుతున్నాయి. మార్చి 1న ఉదయం 6గంటలకే గృహజ్యోతి జీరోబిల్లుల జారీని విద్యుత్‌శాఖ ప్రారంభించినా రోజుకు ఎంతమందికి జీరో బిల్లులు జారీచేస్తున్నారనే వివరాలు మాత్రం వెల్లడించలేకపోతున్నారు. హైదరాబాద్ సౌత్‌సర్కిల్‌లోని పలుప్రాంతాల్లో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో వివరాలు సరిగా లేకపోవడంతో పలువురికి సాధారణ విద్యుత్‌బిల్లులు ఇస్తున్నారు. దరఖాస్తులో అన్ని వివరాలు సరిగా నమోదుచేసి ఉండి, విద్యుత్‌శాఖ స్పాట్ బిల్లింగ్ మెషీన్లలో వివరాల పరిశీలన పూర్తయిన గృహజ్యోతి లబ్ధిదారులకు మాత్రం జీరో బిల్లులు జారీచేస్తున్నారు. అయితే గృహజ్యోతి అర్హత కలిగి వివరాలు తప్పుగా నమోదైతే జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని వివరాలు సరిచేయించుకుంటే వారికి కూడా జీరో బిల్లులు జారీచేస్తామని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు.

హైకోర్టు ఉద్యోగుల క్రికెట్ మ్యాచ్ రన్నర్ టీఎస్ జట్టు

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఏపీ, తెలంగాణ హైకోర్టు ఉద్యోగుల మధ్య మంగళగిరి అంతర్జాతీయ స్టేడియంలో ఆదివారం క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఇరుజట్ల మధ్య హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏపీ జట్టు 18 పరుగులతో విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏపీ జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తెలంగాణ జట్టు 108పరుగులకు ఆలౌటైంది. అంతకు ముందు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.జయసూర్య, జస్టిస్ సురేష్‌రెడ్డి, జస్టిస్ బీవీఎల్‌ఎన్ చక్రవర్తి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మ్యాచ్‌లో విజయం సాధించిన ఏపీ జట్టుకు ఏపీ హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్ట్రార్ ఏవీ రాఘవస్వామి ట్రోఫీ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన తెలంగాణ జట్టుకు ఏపీ హైకోర్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అక్కెన వేణుగోపాల్ కప్ అందించారు.

నేడు టీఎస్ఆర్టీసీ లక్కీడ్రా

చాదర్‌ఘాట్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గతేడాది దసరా సందర్భంగా అక్టోబర్ 18 నుంచి 30వ తేదీ వరకు టీఎస్ఆర్టీసీ లక్కీ డ్రా బాక్స్‌లను బస్సుల్లో ఏర్పాటు చేసింది. సోమవారం ఎంజీబీఎస్‌లో డ్రా తీయనున్నట్లు రంగారెడ్డి రీజియన్ ఇన్‌చార్జి ఆర్‌ఎం బి.రాజు తెలిపారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ చేతుల మీదుగా రీజియన్ పరిధిలో 10 లక్కీ డ్రాలు తీయనున్నారని ఆయన తెలిపారు. ఇందులో ఐదుగురు మహిళలు, మరో ఐదుగురు పురుషులను ఎంపిక చేయనున్నారు. ఒక్కో విజేతకు రూ.9,900 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నిమ్స్ వైద్యుల పరిశోధన పత్రానికి మొదటి బహుమతి



ప్రజ్వల్, ఉమామహేశ్వరరావు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ న్యూరో సైన్సెస్ 8వ వార్షిక సదస్సులో నిమ్స్ వైద్యులు ప్రజ్వల్, ఉమామహేశ్వరరావు సమర్పించిన పరిశోధన పత్రానికి మొదటి బహుమతి దక్కింది. తలకు గాయాలపాలైన రోగులపై ప్రొఫెసర్ డాక్టర్ ఎం.విజయ్ సారధి మార్గదర్శకత్వంలో వీరు పనిచేస్తున్నారు.

పోలియో చుక్కల డ్రైవ్ సక్సెస్





పోలియో నివారణ కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో నిర్వహించిన పోలియో చుక్కల డ్రైవ్‌కు అనూహ్య స్పందన వచ్చింది. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బంజారాహిల్స్‌లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పోలియో చుక్కల డ్రైవ్‌ను ప్రారంభించి, చిన్నారులకు చుక్కల మందు వేశారు. బోరబండ, యూసుఫ్‌గూడ, సనత్‌నగర్, బంజారాహిల్స్, బేగంపేట, పంజాగుట్ట, ఎర్రగడ్డ తదితర ప్రాంతాల్లోని బస్తీల్లోని పిల్లలను తల్లిదండ్రులు ఆయా పోలియో కేంద్రాలకు తీసుకొచ్చి, చుక్కలను వేయించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సంగీతయాదవ్, మహేశ్వరి, మన్నె కవితారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తదితరులు పాల్గొని చిన్నారులకు చుక్కల మందు వేశారు.





ఖైరతాబాద్‌లో చిన్నారికి పోలియో చుక్కలను వేస్తున్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ/బేగంపేట/ బోరబండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో మందు దోహదపడుతుందని బోరబండ వైద్యాధికారులు మమిత, రాజేశ్వరి అన్నారు. ఆదివారం బోరబండలోని 45బూత్‌లలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పల్స్ పోలియోను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుగుణ, ఏఎన్‌ఎంలు వసంతకుమారి, మంజుల, సులోచన, నందిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. సైట్-1, 2, అన్నానగర్‌లతో పాటు ఆయా బస్తీల్లో మాజీ డిప్యూటీ మేయర్ మహ్మద్ బాబా ఫసియుద్దీన్ చిన్నారులకు చుక్కలు వేశారు.

● సనత్‌నగర్ నెహ్రూ పార్కు సమీపంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నరేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.



చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి



ఎస్సార్ నగర్‌లోచుక్కల మందు వేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్



వెంకటగిరిలో బీజేపీ నాయకులు..



చిన్నారికి చుక్కల మందు వేస్తున్న సోమాజిగూడ కార్పొరేటర్ సంగీతయాదవ్



యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు చుక్కలు వేస్తున్న నేషనల్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ సెక్రటరీ పీవీ.రవిశేఖర్‌రెడ్డి



ఖైరతాబాద్‌లో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న దృశ్యం



ప్రతాప్‌నగర్‌లో చిన్నారికి పోలియో చుక్కల మందు వేస్తున్న వైద్యసిబ్బంది



పల్స్ పోలియోలో కాంగ్రెస్ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేష్, అజ్జు తదితరులు



పల్స్ పోలియోలో కాంగ్రెస్ నేతలు మునీర్‌ఖాన్, మహేష్ తదితరులు



పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి



బోరబండలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి మమిత, సిబ్బంది



పేగాడ ఆకాష్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి బాలేశ్వర్ తదితరులు

ఆనంద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పేగడ ఆకాష్

ఎర్రగడ్డ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్లోని ఆనంద్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్‌ఎస్‌కే పేగడ ఆకాష్ గెలుపొందారు. సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో సమీప అభ్యర్థి ఎం.చంద్రశేఖర్‌పై 82 ఓట్ల మెజారిటీతో ఆకాష్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు కె.బాలేశ్వర్, సీహెచ్ వెంకటేశ్వరరావు ప్రకటించారు. కాలనీలో మొత్తం 161 ఓట్లు ఉండగా 125 ఓట్లు పోలయ్యాయి. గెలుపొందిన ఎన్‌ఎస్‌కే పెగడ ఆకాష్‌కు 103 ఓట్లు రాగా మరొక అభ్యర్థి ఎం.చంద్రశేఖర్‌కు 21 ఓట్లు పోలయ్యాయి. ఆకాష్ 82 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆకాష్ మాట్లాడుతూ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ ర్యాలీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడల రవిగౌడ్, ఎన్‌ఎస్‌కే.రాజు, శివ, శ్రీనివాస్, సుజిత్‌సింగ్, కిరణ్‌కుమార్, దయానంద్, మోహన్‌సింగ్, బాలరాజ్, అశోక్, రాజేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సయ్యద్ నయీమ్



నియామక పత్రంతో సయ్యద్ నయీమ్ తదితరులు

ఎర్రగడ్డ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ నేతాజీనగర్ బస్తీ సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో సయ్యద్ నయీమ్ అధ్యక్షుడిగా గెలుపొందారు. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు పోటీపడ్డారు. బస్తీలో మొత్తం 441 ఓట్లు ఉండగా 405 ఓట్లు పోల్ అయ్యాయి. సయ్యద్ నయీమ్ 231 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు సురేందర్ రెడ్డి, యాకోబు ప్రకటించారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

మదియాకు పింఛన్ మంజూరు

● 'దివ్యాంగులకు అందని ఆసరా' కథనానికి స్పందించిన కలెక్టర్..

● బాధిత కుటుంబానికి ప్రొసీడింగ్ లేఖను అందజేసిన అధికారులు



బాధిత కుటుంబానికి పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న అధికారులు

బోరబండ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఆదివారం(మార్చి-3) 'ఆంధ్రజ్యోతి' దిన పత్రికలో దివ్యాంగులకు అందని ఆసరా అనే కథనం ప్రచురణమైంది. ఈ కథనానికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పందించి బాధితులు మదియాకు పెన్షన్ మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ లెటర్‌ను అందజేయాలని అధికారులను ఆదేశాంచారు. దాంతో కలెక్టర్ కార్యాలయం నుంచి సూపరింటెండెంట్ ఎస్.రాములు, ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్, ఆర్‌ఐ విజయ్‌కుమార్ ఆదివారం రాత్రి బోరబండలో మదియా కుటుంబ సభ్యులను కలిసి ప్రొసీడింగ్ లెటర్‌ను అందజేశారు.

● స్పందించిన మాజీ డిప్యూటీ మేయర్..

ఉదయం నుంచి సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టిన దివ్యాంగులకు అందని ఆసరా కథనాన్ని చూసిన మాజీ డిప్యూటీ మేయర్, ప్రస్తుత కార్పొరేటర్ మహ్మద్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానాని మదియా గృహానికి వచ్చారు. బాధితుల మందుల సహాయం కోసం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. 'ఆంధ్రజ్యోతి' కథనానికి వెంటనే స్పందించిన కలెక్టర్, రెవెన్యూ అధికారులకు, మాజీ డిప్యూటీ మేయర్‌కు మదియా తండ్రి మహ్మద్ యాసిన్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యలకు పరిష్కార వేదిక

యుసుఫ్‌గూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యలు ఉన్నవారు పరిష్కార వేదికను ఉపయోగించుకోవాలని యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీఎంసీ సేవా ఇస్లావత్ తెలిపారు. ఆదివారం యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కార వేదిక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఎవరైనా తమ ప్రాపర్టీకి సంబంధించిన ట్యాక్స్ సమస్యలు ఉంటే ఈ వేదికలో దరఖాస్తు చేసుకుని, పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ వేదిక 3.3-2024 నుంచి 10-3-2024 వరకు, 17-3-2024 నుంచి 24-3-2024 వరకు, 31-3-2024లలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అందుబాటులో ఉంటుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ప్రపంచ వినికిడి దినోత్సవం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వెంకటేశం, డాక్టర్ భాస్కర్‌రావు తదితరులు

ఖైరతాబాద్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): వినికిడి బలహీనత ఓ అదృశ్య వైఫల్యమని, దానిని ముందే గుర్తిస్తే జీవితాలను మార్చిన వారమవుతామని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశం అన్నారు.

ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఆశ్రయ్-ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. దీంతోపాటు వినికిడి లోపాలతో బాధపడుతున్న విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ ఆశ్రయ్-ఆకృతి సంస్థ వినికిడి లోపం ఉన్న పిల్లలకు కొత్త జీవితాలను అందించడంలో విశేష కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వినికిడి లోపాలను అధిగమించడం, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీల విధానంపై వివరణలతో పాటు పలువురు చిన్నారులు, తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలియజేశారు. కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు తోపాటు ఈఎన్‌టీ నిపుణులైన పలువురు వైద్యులు, ఆశ్రయ్-ఆకృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డీపీకే బాబు తదితరులు పాల్గొన్నారు.



మల్లన్నస్వామి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

ఘనంగా మల్లన్నస్వామి కల్యాణం

బోరబండ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. కల్యాణం తరువాత జరిగే శివసత్తులకు దేవాలయంలో రంగు రంగుల ముగ్గులతో మల్లన్న పట్నం పరిచారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ యాదవ్, అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి వీరేష్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు మేకల శంకర్ యాదవ్, కృష్ణ, శివన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ సదస్సుకు రచయిత్రి అనురాధకు ఆహ్వానం

అల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వార్షికోత్సవాల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో మార్చి 9, 10 తేదీల్లో దంటు కళాక్షేత్రం, కాకినాడలో జరగనున్న 'అఖిల భారత తెలుగు సాహితీ సదసు'కు ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధకు ఆహ్వానం అందింది. సుమారు 16 గంటలలో 8 ప్రసంగ వేదికలలో తెలుగు భాషా, సాహిత్యాల సుదీర్ఘ సహజ సౌరభాలను తమ ప్రసంగాల ద్వారా వినిపించే అపూర్వ అవకాశం 100 మంది దేశ, విదేశ వక్తలకు దక్కిందన్నారు. 50 ఏళ్ల తన సాహితీ సేద్యానికి ఇలాంటి అవకాశం రావటం అదృష్టంగా అనురాధ పేర్కొన్నారు. 'జీవితం ఏమిటి?' అనే నవలను పుస్తక పరిచయంగా పత్ర సమర్పణ చేయనున్నట్టు యలమర్తి అనురాధ తెలిపారు.

వ్యాపారంలో పెట్టుబడి పెడితే

లాభం ఇస్తానని మోసం

యూసఫ్‌గూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వ్యాపారంలో పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయంలో వాటా ఇస్తానని చెప్పి రూ.5 లక్షలు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. టోలిచౌకికి చెందిన నగల వ్యాపారి ఫాసిల్ మహ్మద్ కార్మికనగర్‌కు చెందిన షకీల్ అహ్మద్‌తో 2022లో ఒప్పందం కుదుర్చుకున్నాడు. రూ. 5 లక్షలు పెట్టుబడి పెడితే 11 నెలల్లో తిరిగి ఇస్తానని, నెలకు 30 వేల వరకు వడ్డీ ఇస్తానని ఫాసిల్ చెప్పాడు. ఒప్పందంలో భాగంగా మొదట రూ.50 వేలు జీపే చేయించుకుని, మిగతా రూ.4.5 లక్షలు నగదు తీసుకున్నాడు. ఒప్పందంలో భాగంగా మొదటి నెల 30 వేలు డబ్బు చెల్లించాడు. తరువాత డబ్బులు ఇవ్వటం మానేశాడు. కొంతకాలం తరువాత షకీల్ డబ్బు గురించి అడిగితే ఫాసిల్ అహ్మద్ దాటవేయడం మొదలు పెట్టాడు. ఆ తరువాత ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. షకీల్ అహ్మద్ ఫిర్యాదుతో మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్కు చేసిన స్కూటీ మాయం

యూసఫ్‌గూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఓ నర్సింగ్ హోమ్ వద్ద పార్కు చేసిన స్కూటీని దొంగలు ఎత్తుకెళ్లారు. చందానగర్‌కు చెందిన డ్రైవర్ జి.నర్సింహ బంధువును చూసేందుకని ఈ నెల 2న స్కూటీపై రాజా నర్సింగ్‌హోమ్ వద్దకు వచ్చాడు. స్కూటీని పార్కు చేసి లోపలికి వెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా స్కూటీ కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను వేధించిన మరో మహిళపై కేసు

యూసఫ్‌గూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): స్నేహం పేరుతో ఓ మహిళను పరిచయం చేసుకుని వేధింపులకు పాల్పడటమే కాకుండా దాడి చేసిన మరో మహిళపై మధురానగర్ పోలీసులు కేసు నమోదుచేశారు. గున్నా హేమలత గతంలో రహ్మత్‌నగర్ వీడియోగల్లీలో నివాసముండేది. ఆమె ఉన్న ఇంట్లోనే ఓ గదిలో విక్కీరెడ్డి అనే మహిళ ఉండేది. హేమలతో స్నేహంగా ఉంటూ కుటుంబ విషయాలు తెలుసుకుంది. ఆ తరువాత ఆమె గదికి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించేది. ఫొటోలు, వీడియోలు తీసి హేమలతను బెదిరించేది. వేధింపులు భరించలేక హేమలత ఇల్లు ఖాళీ చేసి కొంపల్లికి వెళ్లింది. అయినా విక్కీరెడ్డి బెదిరింపులు మానలేదు. తన గదికి రాకపోతే ఫొటోలు, వీడియోలు భర్తకు, పిల్లలకు చూపిస్తానని హేమలతను భయపెట్టింది. దీంతో హేమలత రహ్మత్‌నగర్‌లోని విక్కీ రెడ్డి గదికి రాగా బంధించి కర్రతో కొట్టింది. అక్కడి నుంచి తప్పించుకున్న హేమలత మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పిలిస్తే పలకలేదని దాడి

యూసఫ్‌గూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): హోటల్‌లో పనిచేస్తున్న ఓ బధిరుడిపై అక్కడే పనిచేస్తున్న మరో యువకుడు దాడి చేశాడు. ఎల్లారెడ్డిగూడ, సంజయ్‌గాంధీనగర్ నల్లపోచమ్మ ఆలయం సమీపంలో ఉండే మామిడి సందీప్ శ్రీనివాస్‌నగర్ వెస్ట్‌లోని హర్షా డీలక్స్ మెస్‌లో పనిచేస్తున్నాడు. బధిరుడు కావటంతో అందరూ ఇతనికి సైగల ద్వారా విషయం తెలియజేస్తారు. ఈ నెల 2న పనిచేసుకుంటున్న సందీప్‌ను తోటి పనివాడు సాయి కర్రతో కొట్టాడు. ఎందుకు కొట్టావని సందీప్ అడగగా పిలిస్తే పలకకుండా ఎదురు ప్రశ్నిస్తావా అంటూ సాయి నీటి మగ్గుతో బలంగా కొట్టాడు. బాధితుడి ఫిర్యాదుతో మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

హోటల్‌లో రౌడీ గ్యాంగ్ హల్‌చల్

రాజేంద్రనగర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఉప్పర్‌పల్లిలోని ఓ హోటల్‌లో శనివారం అర్ధరాత్రి ఓ రౌడీగ్యాంగ్ హల్‌చల్ చేసింది. బిర్యానీ కావాలని కోరగా అయిపోయిందని చెప్పిన హోటల్ సిబ్బందిని, అక్కడ భోజనం చేస్తున్న కస్టమర్లను చితకబాదారు. దీంతో భయపడ్డ కస్టమర్లు హోటల్ బయటకు పరుగులు తీశారు. రౌడీ గ్యాంగ్‌పై హోటల్ నిర్వాహకులతోపాటు, గాయపడ్డ ఓ యువకుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని పిస్తా హౌజ్ మండీ హోటల్‌కు శనివారం అర్ధరాత్రి ఆరుగురు వ్యక్తులు వచ్చి బిర్యానీ కావాలని అడిగారు. అప్పటికే సమయం 12.30 గంటలు కావడంతో బిర్యానీ అయిపోయిందని హోటల్ సిబ్బంది చెప్పారు. అయినా వారు వినకుండా హోటల్ లోపలికి వెళ్లారు. వారిలో ఓ వ్యక్తి అక్కడ భోజనం చేస్తున్న వారిని వీడియో తీశాడు. వీరంతా తింటున్నారు కదా అని హోటల్ సిబ్బందిని ప్రశ్నించాడు. వారంతా ఎప్పుడో వచ్చారని సిబ్బంది చెప్పగా ఆగ్రహం చెందిన ఆ వ్యక్తి భోజనం చేస్తున్న వారిని వెళ్లిపొమ్మని బెదిరించారు. కొందరు లేచి వెళ్లిపోగా... ఉన్న వారిపై రౌడీగ్యాంగ్ దాడి చేసింది. హోటల్ బయట పార్కింగ్ వద్ద నిలుచున్న వారిని కూడా రౌడీగ్యాంగ్ వదలలేదు. హోటల్ మేనేజర్ మతీన్, రౌడీగ్యాంగ్ దాడిలో గాయపడ్డ దీపక్ తండ్రి ఫిర్యాదుతో అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. హోటల్‌లో దాడికి పాల్పడింది నౌ నెంబర్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ గ్యాంగ్‌గా తెలిసింది. పోలీసులు సీసీ టీవీ ఫుటేజీలో వారి కదలికలు గుర్తించినట్లు సమాచారం.

భానుడి భగభగ... 38.8 డిగ్రీలు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): భానుడి భగ..భగలతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మార్చి మొదటి వారంలోనే పలు ప్రాంతాల్లో 39 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సరూర్‌నగర్, కార్వాన్‌లో ఆదివారం అత్యధికంగా 38.8 డిగ్రీలు నమోదయ్యాయి. వారం రోజుల క్రితం గ్రేటర్‌లో 3,100 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైతే పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో 3,300 మెగావాట్లకు పెరిగింది. పగటి ఉష్ణోగ్రలతోపాటు రాత్రి ఉష్ణోగ్రత 24 డిగ్రీల వరకు నమోదవుతున్నది. మరో రెండురోజులు ఇదే తరహాలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఉపరితల గాలులు దక్షిణ/నైరుతి దిశలో గంటకు 4-8 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

చార్మినార్	38.4
బేగంపేట	38.7
సంతోష్‌నగర్	38.5
గోషామహల్	38.3
ఉప్పల్	38.3
కాప్రా	38.3
హయత్‌నగర్	38.0
ఎల్‌బీనగర్	37.9
మూసాపేట	37.7
రాజేంద్రనగర్	37.6
కుత్బుల్లాపూర్	37.6

సహజనటి జయసుధకు ఎక్సలెన్స్ అవార్డు



నటి జయసుధకు అవార్డు ప్రదానం చేస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

హైదరాబాద్ సిటీ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ వారు సినిమా, సంగీతం, వైద్య విభాగాల్లో ఇచ్చే ప్రతిష్ఠాత్మక వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు (వృత్తిపరమైన సమర్థత పురస్కారం)ను సినీ నటి జయసుధ అందుకున్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం జయసుధకు అవార్డు ప్రదానం చేశారు. సినిమారంగం నుంచి సహజనటి జయసుధ, నటుడు కాదంబరి కిరణ్‌కుమార్, సంగీతం నుంచి ప్రఖ్యాత ఈలపాట గాయకుడు ఎంవీ రమణారెడ్డికి, బయోకెమిస్ట్రీ నుంచి డా. సాయిపద్మకు ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ ఈస్టుకు చెందిన అధ్యక్షులు సుదేష్‌రెడ్డి, వొకేషనల్ సర్వీస్ డైరెక్టర్ సీవీ సుబ్బారావు, కార్యదర్శి టీఎంఎస్ చౌదరి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎల్లో రిబ్బన్ రన్



విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న అతిథులు

ఖైరతాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఎండో మెట్రియాసిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ జరిగిన ఎల్లో రిబ్బన్ పరుగు చూపరులను ఆలోచింపజేసింది. ఎండో మెట్రియాసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ పీవీ నర్సింహారావు మార్గంలోని జలవిహార్ నుంచి సంజీవయ్యపార్కు వరకు, తిరిగి జలవిహార్ వరకు 3కె, 5కె రన్‌లు జరిగాయి. దీనిని అపోలో ఆస్పత్రి సీఈవో తేజస్విరావు ప్రారంభించగా, ఎస్ఎండీసీ డైరెక్టర్ వినయ్‌కుమార్, ఎల్ఐసీ అధికారులు జీవీబీ రామయ్య, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ విమీ బింద్రా మాట్లాడుతూ ఇది మహిళల్లో వచ్చే గర్భాశయ సంబంధిత వ్యాధి అని, ప్రపంచ వ్యాప్తంగా 24 కోట్ల మంది మహిళలు దీనితో బాధపడుతుండగా, దేశంలో 4.2 కోట్ల మంది అవస్థపడుతున్నారని తెలిపారు. మహిళలు ప్రారంభదశలోనే చికిత్స చేయించుకునేలా చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అర్చనారెడ్డి, డాక్టర్ శ్వేతారెడ్డి, యువత పాల్గొన్నారు.

మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి : ఆర్.కృష్ణయ్య



ధర్నాలో ఆర్.కృష్ణయ్య, తదితరులు

కవాడిగూడ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పెరిగిన ధరల ప్రకారం రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ గురుకుల పాఠశాల విద్యార్థులతో పాటు 16లక్షల మంది కళాశాలల విద్యార్థుల మెస్‌చార్జీలను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కళాశాలలు, పాఠశాలల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం నేత జిల్లపల్లి అంజి, గుజ్జ సత్యం ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సొంత భవనాల్లో 300 హాస్టళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంఘం నాయకులు రాజేందర్, అనంతయ్య, కృష్ణ యాదవ్, నరసింహగౌడ్, రఘుపతి, వంశీ, మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు.

గృహజ్యోతి బిల్లుల జారీలో సమస్యలు..!

● వివరాలన్నీ సరిగా ఉన్నవారికే జీరో బిల్లులు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గృహజ్యోతి జీరో బిల్లుల జారీలో సమస్యలు తలెత్తుతున్నాయి. మార్చి 1న ఉదయం 6గంటలకే గృహజ్యోతి జీరో బిల్లుల జారీని విద్యుత్‌శాఖ ప్రారంభించినా రోజుకు ఎంతమందికి జీరో బిల్లులు జారీచేస్తున్నారనే వివరాలు మాత్రం వెల్లడించలేకపోతున్నారు. హైదరాబాద్ సౌత్ సర్కిల్‌లోని పలుప్రాంతాల్లో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల్లో వివరాలు సరిగా లేకపోవడంతో పలువురికి సాధారణ విద్యుత్ బిల్లులు ఇస్తున్నారు. దరఖాస్తులో అన్ని వివరాలు సరిగా నమోదుచేసి ఉండి, విద్యుత్‌శాఖ స్పాట్ బిల్లింగ్ మెషీన్లలో వివరాల పరిశీలన పూర్తయిన గృహజ్యోతి లబ్ధిదారులకు మాత్రం జీరో బిల్లులు జారీచేస్తున్నారు. అయితే గృహజ్యోతి అర్హత కలిగి వివరాలు తప్పుగా నమోదైతే జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని వివరాలు సరిచేయించుకుంటే వారికి కూడా జీరో బిల్లులు జారీచేస్తామని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు.

హైకోర్టు ఉద్యోగుల క్రికెట్ మ్యాచ్ రన్నర్ టీఎస్ జట్టు

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఏపీ, తెలంగాణ హైకోర్టు ఉద్యోగుల మధ్య మంగళగిరి అంతర్జాతీయ స్టేడియంలో ఆదివారం క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఇరుజట్ల మధ్య హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఏపీ జట్టు 18 పరుగులతో విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏపీ జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తెలంగాణ జట్టు 108పరుగులకు ఆలౌటైంది. అంతకు ముందు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.జయసూర్య, జస్టిస్ సురేష్‌రెడ్డి, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మ్యాచ్‌లో విజయం సాధించిన ఏపీ జట్టుకు ఏపీ హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్ట్రార్ ఏవీ రాఘవస్వామి ట్రోఫీ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన తెలంగాణ జట్టుకు ఏపీ హైకోర్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అక్కెన వేణుగోపాల్ కప్ అందించారు.

నేడు టీఎస్ఆర్టీసీ లక్కీడ్రా

చాదర్‌ఘాట్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): గతేడాది దసరా సందర్భంగా అక్టోబర్ 18 నుంచి 30వ తేదీ వరకు టీఎస్ఆర్టీసీ లక్కీ డ్రా బాక్స్‌లను బస్సుల్లో ఏర్పాటు చేసింది. సోమవారం ఎంజీబీఎస్‌లో డ్రా తీయనున్నట్లు రంగారెడ్డి రీజియన్ ఇన్‌చార్జి ఆర్ఎం బి.రాజు తెలిపారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ చేతుల మీదుగా రీజియన్ పరిధిలో 10 లక్కీ డ్రాలు తీయనున్నారని ఆయన తెలిపారు. ఇందులో ఐదుగురు మహిళలు, మరో ఐదుగురు పురుషులను ఎంపిక చేయనున్నారు. ఒక్కో విజేతకు రూ.9,900 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నిమ్స్ వైద్యుల పరిశోధన పత్రానికి మొదటి బహుమతి



ప్రజ్వల్, ఉమామహేశ్వరరావు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ న్యూరో సైన్సెస్ 8వ వార్షిక సదస్సులో నిమ్స్ వైద్యులు ప్రజ్వల్, ఉమామహేశ్వరరావు సమర్పించిన పరిశోధనా పత్రానికి మొదటి బహుమతి దక్కింది. తలకు గాయాలపాలైన రోగులపై ప్రొఫెసర్ డాక్టర్ ఎం.విజయ్ సారథి మార్గదర్శకత్వంలో వీరు పనిచేస్తున్నారు.

చుక్కల మందుకు చక్కని స్పందన

పోలియో మహమ్మారి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నివారణ చుక్కల మందు వేసి, వారి భవిష్యత్ జీవితాన్ని కాపాడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో పల్స్‌పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమానికి స్పందన వచ్చింది. ఆయా కేంద్రాల్లో జరిగిన కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికార, అనధికార ప్రముఖులు హాజరై చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు.

సికింద్రాబాద్, రాంగోపాల్‌పేట్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి-ఆంధ్రజ్యోతి



చుట్టాల బస్తీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ తదితరులు



బోయిన్‌పల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జంపన ప్రతాప్



అడ్డగుట్ట శాస్త్రీనగర్ బస్తీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న టీచర్ అనిత, రేణుక



కంటోన్మెంట్ అన్నానగర్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్

పిల్లలకు బంగారు జీవితాన్ని ఇవ్వండి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, రాంగోపాల్‌పేట్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పాన్ బజార్‌లోని నాగెల్లి దుర్గయ్య స్మారక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారిణి జయశ్రీ, ఉజ్జయినీ మహాకాళి దేవాలయ ధర్మకర్తలు రామమోహన యాదవ్, అరుణ్‌భట్, నాయకులు కొణికె కిషోర్ కుమార్, ఆంజనేయులు, బొల్లు శ్రీనివాస్(వాసు), ముత్యాల సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆరోగ్య కేంద్రంతోపాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయిశంకర్‌తోపాటు ఆశావర్కర్లు, సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



వెంగళరావునగర్ బస్తీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న బస్తీ కమిటీ అధ్యక్షుడు బాల మల్లేశ్, టీచర్ రమ

రేపటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

మారేడ్‌పల్లి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని బ్రహ్మ కుమారీస్ సంస్థ అధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీవరకు మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయని బ్రహ్మకుమారీస్ సికింద్రాబాద్ సబ్ ఏరియా ఇన్‌చార్జి మంజుదీది తెలిపారు. శామీర్‌పేట్‌లోని అలియాబాద్ నందు గల గోవింద్ శాంతి బింద్రాజ్యు సేవా ట్రస్ట్ ప్రాంగణంలో శ్రీ రామేశ్వర జ్యోతిర్లింగ దర్శనం చేసుకొని భక్తులు, శివారాధకులు, సామాన్యులు మహా శివరాత్రి వైభవంలో పాల్గొన్నాలని, 5వ తేదీనుంచి జరిగే ఉత్సవాల్లో సాయంత్రం ప్రత్యేక అభిషేకములు, సాంస్కృతిక కార్యక్రమాలు, దీపోత్సవం, మహాహారతి, వీడియో ప్రదర్శనలు, శివరాత్రి యొక్క ఆధ్యాత్మిక ప్రదర్శన మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు.. 12 శివ లింగాలలో ఒకటి గొప్పదిగా చెప్పుకునే రామేశ్వర జ్యోతిర్లింగ నమూనాను భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దర్శన సమయం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఉంటుంది. మార్చి 7న ప్రత్యేక ఆకర్షణలుగా ప్రత్యేక అభిషేకాలు, దీపోత్సవం, మహాహారతి కార్యక్రమాలు ఉంటాయని బ్రహ్మకుమారీస్ సికింద్రాబాద్ సబ్ ఏరియా ఇన్‌చార్జి మంజు దీదీ, బి.కె. సత్యనారాయణలు పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మౌలాలి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి దాతలు ముందుకురావాలని సాయిబాబా ఆలయ ట్రస్టీ ఉపాధ్యక్షుడు చింతల మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ సాయినగర్‌లో గల సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ట్రస్టీ సభ్యులు లింగారెడ్డి, హనుమంతరావు, సునీల్‌కుమార్, ప్రభాకర్, డాక్టర్‌రజ్వంత్, అనురేఖ, శ్రీవాణి, శేషాద్రీ పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అరవింద్

కంటోన్మెంట్ అభివృద్ధి సీఎం రేవంత్‌రెడ్డితోనే సాధ్యం : నరసింహన్

తిరుమలగిరి మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డ్ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు అని టీపీసీసీ కార్యదర్శి నరసింహన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌లు అన్నారు. ఎన్నో ఏళ్లుగా కంటోన్మెంట్ బోర్డ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెండింగ్‌లో ఉన్న టీపీటీ చార్జీలను మంజూరు చేయడంతో సంతోషంతో బొల్లారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కంటోన్మెంట్‌కు సీఎం అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో జీవీ బాల్‌రాజ్, దినేష్, శశికాంత్‌లు పాల్గొన్నారు.



సీతారాంకు గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

బీదలబస్తీ కమిటీ అధ్యక్షుడిగా సీతారాం

పద్మారావునగర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని విశ్వశాంతి యువజన సంఘం, రేణుకా ఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీకి నిర్వహించిన ఎన్నికల్లో నందారం సీతారాం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మొత్తం 346 ఓట్లు పోలుకాగా 144 ఓట్లతో సీతారాం విజయం సాధించారు. వీ.ఆర్.ప్రసాద్‌రావుకు 110, కే.ఏ.విద్యాసాగర్‌కు 88 ఓట్లు పోలయ్యాయి. నాలుగు ఓట్లు చెల్లకుండా పోయాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో నందారం సీతారాం 34 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

క్రీడలతో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రెజిమెంటల్‌బజార్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులలో ప్రతిభను మెరుగుపరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి టోర్నమెంట్స్ దోహదపడుతాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్యనగర్ గ్రౌండ్‌లో కాసాల రామస్వామి లక్ష్మీదేవి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఒక రోజు వాలీబాల్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శారీరక ధృడత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి క్రీడలు ఉపయోగపడుతాయని అన్నారు. గెలుపు, ఓటమిలు గూర్చి ఆలోచించకుండా ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి టోర్నమెంట్‌లలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆదయ్యనగర్ వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దినేష్ ఆనంద్, సెక్రటరీ విజయానంద్, మల్లేష్, భీమ్‌రావ్, త్రిభువన్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గుర్రం పవన్‌కుమార్‌గౌడ్

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు సహకరించాలి

● గుర్రం పవన్‌కుమార్‌గౌడ్

సికింద్రాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు కోసం సహకరించాలని రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అనిల్‌కుమార్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సికింద్రాబాద్ జిల్లా ఆవశ్యకతను ఆయన వివరించారు. దీనికి అనిల్‌కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారని, ఎన్నికలకు ముందే సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏర్పాటు చేసిందని, ఆ కమిటీకి తానే అధ్యక్షుడినని అనిల్‌కుమార్ యాదవ్ వివరించినట్లు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ మీడియాకు తెలిపారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారని వెల్లడించారు. సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.



జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి ఆదివారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

క్రీడలను ప్రోత్సహించాలి : ఈటల రాజేందర్

● కార్డినల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ విజేత ఫలక్‌నుమా జట్టు

తిరుమలగిరి మార్చి 3 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరిలో జరుగుతున్న కార్డినల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ముగిసింది. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి, బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీయ నాయకులు మాట్లాడే తీరులో చాలా వ్యత్యాసం ఉదని, తారాస్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారని అన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. టోర్నమెంట్‌లో ఫలక్‌నుమా జట్టు విజయం సాధించింది. రన్నరప్‌గా హైదరాబాద్ గ్లోబ్ జట్టు నిలిచింది. విజేత జట్టుకు రూ.50 వేలు, రన్నరప్‌కు రూ.25 వేలు ప్రైజ్ మనీని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అందజేశారు. కార్యక్రమంలో యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు అరుల్‌రాజ్, మైఖేల్ అబ్రహం, రేమండ్, హాకీ మాజీ క్రీడాకారుడు ముఖేష్‌కుమార్, ఫుట్‌బాల్ మాజీ క్రీడాకారుడు విక్టర్ అమూల్‌రాజ్, జయప్రకాష్, జీవకన్, ప్యారసాని రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ సమీపంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం.. డబీర్‌పూర-మేడ్చల్ రైల్వే స్టేషన్ మార్గమధ్యలో ఆదివారం గుర్తుతెలియని 45ఏళ్ల వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు నలుపు రంగు చొక్కా, ప్యాంట్ ధరించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



కల్లు గుడాలు కార్యక్రమానికి రావాలని కోరుతూ ప్యారసాని శ్యామ్‌కుమార్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న చిన్న కమేల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కల్లు గుడాలు సమర్పణకు రావాలని ఆహ్వానం

తిరుమలగిరి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి లాల్‌బజార్ చిన్న కమేలలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఈనెల 5వ తేది మంగళవారం జరుగనున్న కల్లు గుడాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ చిన్న కమేల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం లాల్‌బజార్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డ్ మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్‌ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

కంటోన్మెంట్‌కు టీపీటీ కింద నిధులిచ్చిన సర్కార్

● కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వెన్నెల గద్దర్



సమావేశంలో మాట్లాడుతున్న వెన్నెల గద్దర్

బర్కత్‌పుర, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ ట్యాక్స్ (టీపీటీ) కింద 48 కోట్ల 53 లక్షల 88 వేల రూపాయల నిధులు విడుదల చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వెన్నెల గద్దర్ తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వ్యవహరించడం వల్ల కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు కనీసం ఫిబ్రవరి నెల వేతనాలు కూడా చెల్లించలేని స్థితిలో ఉందని, ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వెంటనే టీపీటీ కింద నిధులను విడుదల చేశారని తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి అమరేందర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.గోపాల్‌తో కలిసి వెన్నెల గద్దర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సర్వీస్ ట్యాక్స్ కింద 800 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉందని, దీనిపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ఈ సర్వీస్ ట్యాక్స్ నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయకపోతే ఎంపీ ఎన్నికల్లో కంటోన్మెంట్ ప్రజల ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని ఆమె స్పష్టం చేశారు. రోడ్డు వెడల్పు కారిడార్‌లో భాగంగా బీజేపీ ప్రభుత్వం 350 కోట్ల రూపాయలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు. ప్రజలపై ఏమాత్రం విశ్వాసం ఉన్నా కేంద్ర ప్రభుత్వం వెంటనే రోడ్డు వెడల్పుకు స్థలాలు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. కంటోన్మెంట్‌ను పూర్తిగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పార్టీ ఆదేశిస్తే వచ్చే కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తానని ఆమె స్పష్టం చేశారు.